మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 18 - అక్టోబర్ - 2024 : పేజీలు 8

## రామాయణం ద్వారా ధర్మాన్ని చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి

✦ జిల్లా ఎస్పీ వి.రత్న...



మిగతా 8లో

## తాగునీటి పైపులు లీకేజులు లేకుండా చూడాలి



**పుట్టపర్తి అక్టోబర్ 17 మనం న్యూస్ :** జిల్లాలో ఎక్కడ తాగునీటి పైపులు లీకేజ్ జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక

మిగతా 8లో

# ఘనంగా మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు

✦ రామాయణం గురించి నేటి తరానికి తెలియజెప్పాలి
✦ ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం : మంత్రి సవిత
✦ టవర్ క్లాక్ బ్రిడ్జికి వాల్మీకి వారధిగా నామకరణం చేయాలి
✦ వాల్మీకి వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి : ఎంపీ అంబికా






వాల్మీకి రామాయణం గురించి నేటి తరానికి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వాల్మీకి రామాయణంలో కుటుంబ వ్యవస్థ పై ఆదికవి మహర్షి వాల్మీకి ఎంతో గొప్పగా తెలియజేశారని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం,చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ దగ్గర గురువారం ఉదయం మహర్షి వాల్మీకి విగ్రహానికి మంత్రి ఎస్. సవిత, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే.పార్థసారథి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే యం.యస్.రాజు, నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర బి.సి.వెల్ఫేర్, సెక్రటరీ పోలా భాస్కర్,ఏపి బీసీ వెల్ఫేర్ సంచాలకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాజీ మేయర్ ఎం.స్వరూప, మాజీ జెడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు, వాల్మీకి సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, తదితరులు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**అనంతపురము, అక్టోబరు 17 మనంబ్యూరో :** అనంతరం మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలలో భాగంగా గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో మార్కెట్ యార్డ్ పక్కనున్న బల్లా కన్వెన్షన్ హాల్లో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి జయంతి ఘనంగా జరుపుకుంటున్నా మన్నారు. వాల్మీకి బోధనలు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి జిల్లాలో వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించార న్నారు. అలాగే ఈ ఉత్సవాలను ఉమ్మడి అనంత పురం జిల్లా నందు నిర్వహించు కోవాలని నారా లోకేష్ సూచించార న్నారు. శ్రీ వాల్మీకి మహర్షి రాసిన రామాయణం భారత దేశంతో పాటు ప్రపంచ దేశాలు కూడా అనుసరించదగ్గ మహాకావ్యమన్నారు. అన్నదమ్ముల మధ్య, భార్యాభర్తలు మధ్య అనుబంధాలు ఎలా ఉండాలి, రాజ్యాన్ని ఏ విధంగా పరిపాలించాలి, ప్రజలతో ఏ విధంగా మమేకంకావాలో రామాయణ గ్రంథం తెలియజెప్పుతుందన్నారు. మనం కూడా మన పిల్లలకు శ్రీ వాల్మీకి మహర్షి రాసిన రామాయణం గురించి తెలియ జెప్పాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బడుగు బలహీన వర్గాల వారు ఉన్నారని, వారిలో వాల్మీకులు కూడా ఉన్నారని ఎవరూ గుర్తించలేదని ,ఈ విషయాన్ని గుర్తించిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావు గారికి మాత్రమే దక్కుతుందన్నారు. ఆయన పార్టీ స్థాపించి బడుగు, బలహీన వర్గాల ప్రజలని సమాజానికి, దేశానికి తెలియజెప్పడమే కాకుండా వారికి సముచితమైన స్థానాన్ని కల్పించిన ఘనత కూడానందమూరి తారక రామారావుకు దక్కుతుందన్నారు. వాల్మీకులు అన్ని రంగాలలో ముందుండాలని గాది లింగప్ప లింగరాజు, కాలవ శ్రీనివాసులను రాష్ట్రస్థాయి వరకు తీసుకువెళ్లి చట్టసభలలో అవకాశం కల్పించారన్నారు. అదే స్ఫూర్తితో విజనరీ లీడర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు పెద్దపీట వేసి వారికి ఉన్నత పదవులిచ్చి వారిని సముచితంగా గౌరవించారన్నారు. గతంలో కాలవ శ్రీనివాసులు మరియు పరిటాల సునీతలు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అందరితో చర్చించి అసెంబ్లీ నుండి ప్రతిపాదనలను ఢిల్లీ వరకు పంపారని కానీ గత ప్రభుత్వం దానిని ముందుకు తీసుకువెళ్ళకపోవడం విచారించదగ్గవిషయమన్నారు.ముఖ్యమంత్రి బడుగు, బలహీన వర్గాల ప్రజలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో వ్యాపార, విద్యా, రాజకీయ, పరిశ్రమ రంగాలలో అనేక అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. బీసీ విద్యార్థులు చదువుకు నేందుకు ఎన్టీఆర్ విదేశీ విద్యను తిరిగి ప్రవేశ పెట్టామని, సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్లను అమరావతి నందు ప్రవేశపెడుతున్నామని, బిసి స్టడీ సర్కిల్స్ ను13 జిల్లాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లను ప్రారంభించామని, మొత్తం 26 జిల్లాల్లో కూడా మొదలుపెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ప్రతి ప్రధాన జిల్లా కార్యాలయంలో బీసీ భవన నిర్మాణాలను చేపట్టబోతున్నామన్నారు. బీసీ రక్షణ చట్టం ప్రవేశపెట్టేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీసీలు విద్యావంతులైతే

మిగతా 2లో







## విజయవాడ నుంచి హజ్ యాత్ర కొనసాగించండి

✦ మైనార్టీలకు కూటమి నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయండి
✦ మైనార్టీలకు గుర్తింపు ఇచ్చిన ఘనత వైఎస్ కుటుంబానిదే
✦ నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం, అక్టోబర్17( కలెక్టరేట్) మనంన్యూస్ :** హజ్ యాత్ర విజయవాడ నుంచి కొనసా గించేలా కూటమి నేతలు కృషి చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలోని ముస్లింలు హజ్ యాత్రకు వెళ్లాలంటే హైదరాబాద్, బెంగుళూరు నుండి వెళ్లాల్సి ఉండేదన్నారు. హజ్ యాత్రకు సహజంగా 50 ఏళ్ల పైబడి వయస్సు దాటినవారే వెళ్తుంటారని హైదరాబాద్, బెంగుళూరు కు ప్రయాణం చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదృష్టికి మైనార్టీ నేతలు

మిగతా 8లో



# ఘనంగా మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు

అన్ని రంగాలలో ముందుకెళ్లేందుకు సాధ్యమవుతుందని అన్నారు. ఈ సభలోఎంపీ, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకునేలా తాను కృషి చేస్తానని మంత్రి తెలిపారు.



**టవర్ క్లాక్ బ్రిడ్జికి వాల్మీకి వారధిగా నామకరణం చేయాలి : అనంతపురము ఎంపి అంబికా లక్ష్మీనారాయణ**

అనంతపురం పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద నిర్మించిన బ్రిడ్జికి మహర్షి వాల్మీకి వారధిగా నామకరణం చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలి పారు. వాల్మీకి జయంతోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రపంచానికే దశ, దిశ నిర్దేశించిన మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు అనుమతించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి సమాజానికి బహుత్కృష్టమైన గ్రంథాన్ని అందించారని తెలిపారు. ఆ గ్రంథంలోని బోధనలు నేటి సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. మన దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్నారు. దశాబ్దాలుగా వాల్మీకులు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వారిని ఎస్టీలుగా గుర్తించాలని గత 50 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారన్నారు. వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తే ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు వీలు కలుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఏకసభ్య కమిటీని వేసి వాల్మీకులను ఎస్టీలుగా మార్చేందుకు వీలు లేకుండా చేసిందన్నారు. కానీ గతంలోనే చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రత్యేక తీర్మానాన్ని చేసి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపడం జరిగిందన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వాల్మీకులు, బోయల యొక్క కృషి ఉందన్నారు. తాము కూడా పార్లమెంట్లో చర్చించి వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. రాయలసీమ ప్రాంతంలో వాల్మీకులపై గత ప్రభుత్వంలో రౌడీ షీట్లను తెరిచి వారిపై అక్రమ కేసులు బనాయించిందని, వారిపై ఉన్న కేసులను తొలగించేలా ప్రభుత్వ పెద్దలు చర్యలు తీసుకోవాలన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా స్థానిక టవర్ క్లాక్ వద్దగల బ్రిడ్జికి మహర్షి వాల్మీకి వారధిగా నామకరణం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే టవర్‌క్లాక్‌సమీపంలోవాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకంగా స్థలాన్ని కూడా కేటాయించాలని ఆయన సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. అమరావతిలో ప్రత్యేకంగా ఐదు ఎకరాలు కేటాయించి వాల్మీకి వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు.



**బీసీ వర్గానికి చెందిన వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు కృషి చేస్తాం : హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి**

హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ, బీసీ వర్గానికి చెందిన వాల్మీకులను, బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలన్నది ఆ వర్గాల చిరకాల కోరికని, ఆ కోరికను తీర్చేందుకు ఎంపీలుగా తామందరూ పార్లమెంట్లో ప్రస్తావించి ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు తీవ్ర కృషి చేస్తామన్నారు. విద్య అందరికీ అవసరమని విద్య ద్వారానే సామాజికంగా, రాజకీయంగా ఎదగగలమన్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రాష్ట్ర స్థాయి జయంతోత్సవాలు అనంతపురం జిల్లాలో నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవాలను విజయవంతం చేసిన రాష్ట్ర మంత్రి శ్రీమతి ఎస్. సవిత, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



**వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ తమ ప్రభుత్వంతోనే సాధ్యం : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్** ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ సాధించడం తమ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రామాయణాన్ని రచించి, సమాజాన్ని సన్మార్గంలో నడిపించిన గొప్ప మహనీయుడు వాల్మీకి మహర్షి అన్నారు. ప్రతి ఒక్కరి జీవితాన్ని స్పృశించే విధంగా రామాయణాన్ని వాల్మీకి మహర్షి రచించారన్నారు. ఆయన కేవలం ఒక కవి మాత్రమే కాదని, ఆయన సమాజానికే మార్గదర్శి అని ఆయన అభిప్రాయపడ్డారు. కొండ ప్రాంతాల్లో ఉంటూ, నాగరికతను నేర్పిన గొప్ప వ్యక్తి వాల్మీకి మహర్శి అన్నారు. మన జిల్లాలో అత్యధికంగా బోయలు ఉన్నారని, వారు ఎప్పటి నుండో తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుకుంటున్నారన్నారు. ఆ రోజు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడే అసెంబ్లీలో ఈ అంశంపై తీర్మానం చేశారన్నారు. కానీ ఆ తర్వాత పార్లమెంట్ లో దీనిని సాధించే సమయానికి తమ ప్రభుత్వం అధికారంలో లేకపోయిందన్నారు. గత ఐదు ఏళ్ళు రాష్ట్రాన్ని పాలించిన వైసీపీ అధినేత వలనే వాల్మీకులకు అన్యాయం జరిగిందన్నారు. వాల్మీకుల న్యాయంగా అడుగుతున్న ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని ఎప్పటికైనా సాధించేది తమ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



మాజీ మంత్రి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ పండుగగా అనంతపురం నగరంలో వాల్మీకి మహర్షి జయంతి జరుపుకునేందుకు అవకాశం ఇచ్చిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. అలాగే వెనకబడిన తరగతులు సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఉమ్మడి అనంతపురం జిల్లా నందు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం, బిసి వెల్ఫేర్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించడం మంచి పరిణామన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వానికి బడుగు, బలహీన వర్గాల ప్రజలపై ప్రేమాభిమానాలు ఉన్నాయన్నారు. అట్టడుగున ఉన్నటువంటి వర్గాలపై ఈ ప్రభుత్వం ఎక్కువ దృష్టి పెట్టి, వారి అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహర్షి వాల్మీకి వారి చరిత్ర, వారు రాసిన రామాయణం అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ ప్రజలందరికీ ఆదర్శనీయమని, ఆచరణీయమన్నారు. మానవ సంబంధాలకు అత్యంత విలువలను ఇచ్చే గ్రంథం రామాయణం అని, అన్నదమ్ముల మధ్య అనురాగం, భార్యాభర్తల మధ్య ప్రేమానురాగం, తండ్రి కొడుకుల మధ్య ఉన్నటువంటి సంబంధం, రాజుకి, ప్రజలకు మధ్య ఉండే బంధం ఇలాంటివన్నీ రామాయణంలో చిత్రీకరించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అని అన్నారు. శ్రీరాముడితో 14 ఏళ్లు అరణ్యవాసానికి సీతమ్మ తల్లి సిద్ధపడిన త్యాగం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఇప్పుడు సమాజంలో జరుగుతున్న పరిణామాలకు మహర్షి వాల్మీకి బోధనలు, ఆయన చూపిన మార్గం ఆదర్శనీయంగా నిలుస్తుందన్నారు. ఈమధ్య బెంగళూరు, ఇతర నగరాలలో చిన్న చిన్న విషయాలకే గొడవలుపడి విడాకులు తీసుకునే పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి వారు వాల్మీకి రచించిన రామాయణాన్ని చదివి సీతమ్మ తల్లి సహనాన్ని గురించి తెలుసుకుంటే ఏ భార్యా, భర్త విడిపోయే పరిస్థితి ఉండదన్నారు. సమాజంలో మానవ విలువలు తగ్గిపోతున్న తరుణంలో వాల్మీకి రచించిన రామాయణాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని తెలిపారు. అలాగే వాల్మీకి రచించిన బోధనలు, వాటి ప్రచారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అలాగే దశాబ్దాల నుండి తాతలు, పెద్దలు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అనేక పోరాటాలు చేశారని 2014 -19 మధ్య ఉన్నటువంటి తమ ప్రభుత్వం తమపైన ఉన్నటువంటి అభిమానంతో శాస్త్రీయ అధ్యయనం చేయించి, అసెంబ్లీలో తీర్మానం చేసి ఆంధ్రప్రదేశ్లోని వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదన పంపారన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచనతో నాలుగు జిల్లాల్లో ఉన్నటువంటి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చితే చాలని పేర్కొందని, ప్రాంతీయ విభేదాలను సృష్టించిందని, ఆంధ్రప్రదేశ్ లో ప్రాంతీయ విభేదాలు సృష్టించేందుకు బోయలను మాత్రమే ఎస్టీలుగా గుర్తిస్తేచాలని తప్పుడు తీర్మానాన్ని కేంద్రానికి పంపారన్నారు. ఇప్పుడు నివేదికలను పంపి వాల్మీకుల భవిష్యత్తుకు విఘాతం కల్పించారన్నారు. ఈ సందర్భంగా ఈ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నామని, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి, బోయల దశాబ్దాల కల అయినటువంటి ఎస్టి పునరుద్ధరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరుతున్నామన్నారు. ఇప్పటి ఎన్డీఏ ప్రభుత్వం 2017 డిసెంబర్, 2 న అసెంబ్లీ తీర్మానానికి కట్టుబడి రాష్ట్రంలోని వాల్మీకి, బోయ కులాల వారికి ఎస్టీ జాబితాలో చేర్చటానికి చొరవ చూపాలని ఈ సభ ద్వారా కోరుతున్నామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నందువలన వాల్మీకి, బోయల చిరకాల వాంఛ సాధ్యమైనంత త్వరలో సాకారం చేసేందుకు ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అప్పటి తీర్మానానికి ఏకగ్రీవ తీర్మానం ఈ సభ ద్వారా చేసి బిజెపి, జనసేన, తెలుగుదేశం తరపున తీర్మానం ప్రతులు పంపి త్వరగా దశాబ్దాల కలను సాకారం చేసుకునేందుకు కృషి చేస్తామని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి పోరాటాలు చేయడానికి అయినా వెనకాడదామన్నారు.



రాష్ట్ర బి.సి.వెల్ఫేర్, సెక్రటరీ పోలా భాస్కర్ మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాన్ని అధికార పూర్వకంగా రాష్ట్రస్థాయిలో జరపాలని నిర్ణయించడం జరిగిందని, ఈ క్రమంలో ప్రతి జిల్లా ప్రధాన కేంద్రాలలో ఈ రోజున వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయని, రాష్ట్రీయ కార్యక్రమాన్ని అనంతపురము నందు నిర్వహించాలని మంత్రిగారు నిర్ణయించారన్నారు. భారతీయ సంస్కృతికి జీవన విధానానికి మూలమైనటువంటి రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. వాల్మీకి జయంతిని చారిత్రక సంఘటనగా కాకుండా, ఆయన మనకు అందించినటువంటి విలువలను, బోధనలను, జ్ఞానాన్ని మనం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రామాయణ ఇతిహాసాన్ని వాల్మీకి మహర్షి 23 వేల శ్లోకాలతో, ఏడు ఖండాలతో రచించార న్నారు. నేటికీ ఆకావ్యం దిక్సూచిగా పనిచేస్తుందన్నారు. రామాయణంలో వాల్మీకి మహర్షి రచించిన పాత్రలన్నీ మానవ జీవితాలకు దగ్గరగా ఉంటూ, ఆదర్శవంతంగా జీవించేందుకు మార్గం చూపుతోందన్నారు. అటువంటి మహనీయుని సంతతికి చెందినవాల్మీకిలందరూ కూడా సమాజంలో అత్యధికంగా ఉన్నారని, వారి యొక్క సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచే ఇటీవల వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖపై సమీక్ష నిర్వహించినప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారని, ఆ విధంగా బీసీ సంక్షేమ శాఖ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే వాల్మీకి అభివృద్ధికి ఏలాంటి కార్యక్రమాలు చేపడితే అభివృద్ధి జరుగుతుందో, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడే ప్రణాళిక తయారుచేసుకుని వారి అభివృద్ధికి తోడ్పడే విధంగా కృషి చేస్తామన్నారు.



మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, పాదయాత్ర సందర్భంలో నారా లోకేష్‌కి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలని కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్ర వ్యాప్తంగా ఈ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. గతంలో రాష్ట్ర మంత్రిగా వ్యవహరించిన కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వాల్మీకులను, బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ, అధికారికంగా నిర్వహిస్తున్న ఈ పండుగలో మొదటిసారిగా పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సీఎంని కోరామన్నారు.



మాజీ మంత్రి ,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, గతంలో వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రస్తుత ఎంపీలు లోక్ సభలో చర్చించి వాల్మీకి, బోయలను ఎస్టిలో చేర్చేలా కృషి చేయాలన్నారు. మరొకమారు తీర్మానాన్ని పెట్టి వారిని ఎస్టిలో చేర్చేలా తగు చర్యలు చేపట్టాలన్నారు.



గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్నారని, పల్లె పల్లెల్లో చైతన్యం వచ్చి వాల్మీకి మహర్షి విగ్రహాలను కూడా గ్రామాల్లో ప్రతిష్టించి ఆయన ఆదర్శాలను పాటించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికా రంలోకి రావడానికి వాల్మీకులు, బోయలు కలిసి చేసిన కృషి ఫలితంగానే ఉమ్మడి అనంతపురం జిల్లాలో పూర్తి స్థాయిలో ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలుచుకోవడం జరిగి ందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీతో జతకట్టి కూటమి ప్రభుత్వంగా ఉన్నామని ,అందరి సహకారంతో వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తామన్నారు.



శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీమాట్లాడుతూ, వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా పెద్ద ఎత్తున అనంతపురం జిల్లా కేంద్రంలో జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.వాల్మీకి ,బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేలా ప్రభుత్వ పెద్దలు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. జనసేన నాయకుడు ఈశ్వర్ మాట్లాడుతూ, ఎస్టిలో చేరిస్తేనేవాల్మీకి, బోయలకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా వస్తాయన్నారు.అందుకేఈప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తీసుకురావడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సభకు విచ్చేసిన మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖుల అందరిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన రామాయణం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలోబీసీవెల్ఫేర్‌డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, బీసీ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది, పెద్ద ఎత్తున వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, వాల్మీకులు, తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి చరిత్ర జాతికి ఆదర్శప్రాయం

వాల్మీకి జయంతినీ రాష్ట్ర పండుగగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం చారిత్రాత్మకం



**సోమందేపల్లి టౌన్ అక్టోబర్ 17 మనంన్యూస్ :** వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం చరిత్రాత్మక విషయమని వాల్మీకి నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం వాల్మీకి జయంతి ఘనంగనిర్వహించారు. వాల్మీకి సర్కిల్ లో ఉన్న వాల్మీకి విగ్రహనికి ప్రత్యేక పూజలు చేసి,పూల మాలలు వేసి నివాళుకు అర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ రామాయణ సృష్టికర్త, త్రేతా యుగం నాటి వాల్మీకి జీవిత చరిత్ర జాతికి ఆదర్శప్రాయమన్నారు. ఒక బోయవాడు వాల్మీకిగా మారి రామాయణాన్ని రచించడం సామాన్య విషయం కాదన్నారు. అందులోని రాముడు చరిత ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. యుగాలు గడిచిన, తరాలు మారిన రామాయణానికి సాటి మరి కావ్యం లేదన్నారు. కార్యక్రమంలో హిందూపురం టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నిరుగంటి చంద్రశేఖర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి ఆంజనేయులు, మాజీ సోమందేపల్లి ఉపసర్పంచ్ మండ్లి హనుమంతు, నరసింహ మూర్తి, మద్దిలేటి,మోహన విజ్ఞాన్ కరస్పాండెంట్ మల్లికార్జున,ట్రాక్టర్ శ్రీరాములు, చెన్నాపురం అంజి,రామంజి,పూజారి మురళి,అశోక్తదితరులు ఉన్నారు.

## వాల్మీకి మహర్షి కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తాం

వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం అక్టోబర్ 17 మనంన్యూస్ :** మహర్షి శ్రీ వాల్మీకి భగవానుడి జయంతి వేడుకల్లో ఇంత మంది వాల్మీకి సోదర సోదరీమణులు మధ్య పాల్గొనడం నా అదృష్టంగా బావిస్తున్నాని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు వాల్మీకి సోదరులతో కలసి వాల్మీకి కూడలిని మరింత అభివృద్ధి చేసి చక్కని ఆహ్లాదకరమైన సర్కిల్‌గా తీర్చిదిద్దుతామని అలాగే వాల్మీకి మహర్షికాంస్యవిగ్రహంఏర్పాటుచేస్తామనిఎమ్మెల్యేసురేంద్రబాబు తెలిపారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం వాల్మీకి సర్కిల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుముఖ్యఅతిథిగాపాల్గొనిమహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగాజయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి సీనియర్ నాయకులకుఎమ్మెల్యే సురేంద్రబాబు చేతుల మీదుగా ఘన సన్మానం చేయడం జరిగింది. ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని నిర్వహించడం జరిగింది.

## ఘనంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతి



**హిందూపురం అక్టోబర్ 17 మనంన్యూస్ :** భారతదేశం గొప్పతనాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తులను మనమందరం స్మరించుకోవాలని, వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు జరుపుకోవడం మనకు గర్వకారణమనీ, ఇంతటి మహత్తర కార్యక్రమం వాల్మీకులు దేశమంతా జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. వాల్మీకి మహర్షి లాంటి మహోన్నత వ్యక్తి యొక్క జీవితం,రచనలు, కావ్యాలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని,రామాయణం ద్వారా ధర్మాన్ని చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి రామాయణం ద్వారా ఇతిహాస గ్రంథాన్ని రచించి ధర్మాన్ని చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షియని వారి యొక్క జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం వాల్మీకిమహర్షి జయంతి వేడుకలు పట్టణంలోని వాల్మీకి కళ్యాణ మంటపంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సోదర సోదరీ మణులు తొలుత వాల్మీకి సర్కిల్ లో వున్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిన్న మార్కెట్‌నుండిజ్యోతులతోబయలు దేరిన మహిళలు వాల్మీకి విగ్రహం గూండా వాల్మీకి కళ్యాణ మంటపం వరకు జ్యోతుల ర్యాలీ కొనసాగింది. అక్కడ ఏర్పాటుచేసిన విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ప్రాంతం, ఉమ్మడి అనంతపురం జిల్లాలు,స్థానిక నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన వాల్మీకుల సోదర సోదరీ మణులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తచెరువు, బుక్కపట్నంలో ఘనంగా వాల్మీకి జయంతి

– వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు – మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

– జీవితంలో మనిషి ఎలా ఉండాలో రామాయణంలో చూపిన ఆదికవి వాల్మీకి మహర్షి



**కొత్తచెరువు, బుక్కపట్నం అక్టోబర్ 17 మనంన్యూస్ :**

పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు,బుక్క పట్నం మండల కేంద్రాలలో వాల్మీకి జయంతి వేడుకలకు వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి సంఘ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు కొడవగానిపల్లి లో వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అందరికీ స్వీట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహిస్తామని యువనేత నారా లోకేష్ గత పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగ ఉత్సవంలా వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు వాల్మీకి రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి మహర్షి అన్నారు. ఒక భార్య ఎలా ఉండాలో సీతాదేవి రాముని చరిత్ర రామాయణంలో రచించిన అద్భుతమైన కవి అన్నారు అన్నదమ్ములు ఎలా ఉండాలో రామ్ లక్ష్మణులు మెలిగిన తీరును రామాయణంలో ప్రస్తావించారు .





అదేవిధంగానమ్మకస్తుడిగా ,విశ్వాస ప పాత్రుడిగా హనుమంతుడురాముడుఅనుబంధాన్ని రామాయణంలో చూపించారు. ఒక దుర్మార్గుడు రావణాసురుడుఅప్పట్లోవ్యవహరించిన అనుబంధం పై ఎంతోచాకచక్యంగా రామాయణంలో మాన వీయ కథనాలనుప్రపంచానికిఅందించిన ఆదికవి వాల్మీకి మహర్షిఅనికొనియడారు. వాల్మీకి మహర్షికి ఎవరు సాటిలేరనిఅభివర్ణించారు.తదనంతరం బుక్కపట్నం మండల కేంద్రంలో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక వాల్మీకి నాయకులు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## నేటి నుండి గ్రామ సభలు : తహశీల్దార్ ఈరమ్మ



**గార్లదిన్నె అక్టోబర్ 17 మనంన్యూస్ :** నేటి నుండి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లుమండల తహశీల్దార్ ఈరమ్మ గురువారంమనంన్యూస్‌కు ఒక ప్రకటనలో తెలిపారు.అంకంపేట 18, కృష్ణాపురం 18, కల్లూరు అగ్రహారం 19 కొప్పలకొండ 19 , ఓబులాపురం 21 జమ్మలదిన్నె 21 మర్తాడు 22 బూదేడు 22 కణంపల్లి 23 సిరివరం 23 కోటంక 24 ప్రజలు గ్రామ సభల్లోతమ సమస్యలను తెలియజేయాలన్నారు.

## నూతన మద్యం షాపుల ప్రారంభం

**గోరంట్ల అక్టోబర్ 17 మనంన్యూస్ :** ఎన్ డి ఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన మద్యం పాలసీలో భాగంగా ఇటీవల నిర్వహించిన మద్యం టెండర్లలో దక్కించుకున్న మద్యం షాపులను గోరంట్లలో ప్రత్యేక పూజలు నడుమ ప్రారంభించారు.గోరంట్ల మండలంలో ఉన్న నాలుగు మద్యం షాపులలో భాగంగా ఒక మద్యం షాపు టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ కు మరియు మరొక షాపు వాల్మీకి నాయకులు బిజెపి నాయకులు బోయ లక్ష్మీనారాయణకు మరో రెండు షాపులు ఈడిగ రవీంద్రనాథ్ గౌడ్ కు దక్కాయి,అందులో భాగంగా వెంకటేశ్వర వైన్స్ మరియు లక్కీ వైన్స్ రెండు మద్యం షాపులను రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్,బోయ లక్ష్మీనారాయణ, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి,బొట్టుశ్రీనివాసులు ,నరేష్,శ్రీనివాసులు,చంద్ర,పచ్చ అశోక్,ఈశ్వర్ రెడ్డి,నిమ్మల శ్రీధర్, వెంకటేష్, ప్రకాష్, అనుమోలు హరి, కిషోర్ రాయల్ , సుబ్బారెడ్డి, వేణుగోపాల్ రాయల్ ,జయరామ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రాజెక్టుల పట్ల పాలకుల నిర్లక్ష్యం

– సాగు,తాగునీటి కోసం కలెక్టరెట్ వద్ద 21న మహాధర్నా...

**అనంతపురం అక్టోబర్ 17 (కలెక్టరెట్ )మనంన్యూస్ :**

సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి దుయ్యబట్టారు. గురువారం అనంతపురం ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నాయక్ భవనం యందు గోడ పత్రికలు విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా రైతులకు ఉపయోగపడే విధంగా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. జిల్లాలో రైతులు కరువు బారిన పడి విలవిలలా డుతున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హెచ్ ఎల్ సి ఆధుణీకరణ పనులువెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.అధిక వర్షాలు కురుస్తున్న తుంగభద్ర జలాశయం నుండి నీరు వృధాగా పోతున్న...వాటిని వినియోగించుకునే పరిస్థితి ఏపీ ప్రభుత్వానికి పట్టనట్లు వ్యవహరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి వృధాను అరికడితే జిల్లా సస్యశ్యామలమవుతుందని స్పష్టం చేశారు. రైతన్న కష్టాలను పెడచెవిన పెట్టి ధనార్జనే ధ్యేయంగా పాలకుల వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులకు మద్యం షాపులపై ఉన్న శ్రద్ధ సాగునీటి ప్రాజెక్టుల మీద లేదన్నారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా బస్సు యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. యాత్ర ముగింపు సందర్భంగా ఈనెల 21వ తేదీన సోమవారం కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున మహా ధర్నా చేపట్టనున్నట్లు వివరించారు. రైతాంగం, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు వెంకటనారాయణ, ప్రకాష్, మసూద్, ఏరి స్వామి, ప్రసాదు, వెంకటేశు , గఫూర్, జీవ ,నూరుల్లా తదితరులు పాల్గొన్నారు. మసూద్, ఏరి స్వామి, ప్రసాదు, వెంకటేశు , గఫూర్, జీవ ,నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జానకిరామయ్య 21వ వర్ధంతి

– ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి అక్టోబర్ 17 మనంన్యూస్ :** సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్ జే రత్నాకర్ తండ్రి కీర్తిశేషులు జానకీ రామయ్య 21 వర్ధంతి వేడుకలు పుట్టపర్తిలో గురువారం జానకి రామయ్య కుమారుడు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్జే రత్నాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు రత్నాకర్ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. పుట్టపర్తి నగర పంచాయతీలోని గణేష్ సర్కిల్ సమీపంలో ఉన్న జానకీ రామయ్య ఘాట్ వద్ద ఆర్జే రత్నాకర్ మరియు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రత్నాకర్ సమాధికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు.ఈసందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి జిల్లా సాధనకు ఆర్ .జానకీ రామయ్య ఎనలేని కృషిచేశారని,పేదప్రజలఅభ్యున్నతికిఅహర్నిశలుశ్రమించారనిఅని కొనియాడారు. కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపాలిటీ నగర పంచాయతీ టీడీపీ ,జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోరంట్లలో ఘనంగా వాల్మీకి జయంతి

ముఖ్య అతిథులుగా స్థానిక సీఐ శేఖర్, రాష్ట్ర మంత్రి భర్త వెంకటేశ్వరరావు



**గోరంట్ల అక్టోబర్ 17 మనంన్యూస్ :** భారతదేశంలో కుటుంబ వ్యవస్థ ఇంత పటిష్టంగా ఉందంటే అది రామాయణంతోనేనని . పితృవాక్య పరి పాలన ఒకే భార్య, ఒక బాణం, ఒకే మాట అనేది రామాయణం నుంచి వచ్చిందేనని . అలాంటి ఆది కావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతి ని నేడు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని రాష్ట్ర మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గోరంట్ల పట్టణంలో వాల్మీకి సోదరుల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ జయంతి వేడుకలకు స్థానిక సీఐ బోయ శేఖర్ మరియు రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు స్థానిక వాల్మీకి సోదరులు కూటమి నాయకులతో కలిసి బస్టాండ్ సర్కిల్లో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా వాల్మీకి జయంతిజరుపుతున్నందుకుసంతోషంగాఉందని,ఆదర్శ జీవితాన్ని గడపడానికి మానవులు ఆచరించాల్సిన ధర్మాలన్నిటినీ శ్రీ రామాయణ మహాకావ్యంలో పొందుపరచిన ఆదికవి వాల్మీకి అని కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ బోయ శేఖర్ మాట్లాడుతూఈరోజు వాల్మీకులందరూ దేశమంతటా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు జరుపుకోవడం మనకు గర్వకారణమని, వాల్మీకి మహర్షి లాంటి మహోన్నత వ్యక్తి యొక్క జీవితం,రచనలు, కావ్యాలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని,రామాయణం ద్వారాధర్మాన్నిచాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని,రామాయణం ద్వారా ఇతిహాస గ్రంథాన్ని రచించి ధర్మాన్ని చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకిమహర్షి,అనివారియొక్కజీవితాన్నిప్రతిఒక్కరూఆదర్శంగా తీసుకోవాలని, అటువంటి మహనీయుడు మన కులంలో పుట్టడం మన పూర్వజన్మ సుకృతం అని స్థానిక సీఐ బోయ శేఖర్ కొనియాడారు. ఈ సందర్భంగా వాల్మీకి సోద రులు స్థానిక సీఐ శేఖర్ ను, వెంకటేశ్వరరావును పూలమాలతో సత్కరించి శాలువాలతోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాల్మీకి సోదరులు,స్థానిక టిడిపి బిజెపి జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# తేనేటీగల దాడిలో వృద్ధుడు మృతి

**సోమందేపల్లి టౌన్ అక్టోబర్ 17 మనంన్యూస్ :**
మండలపరిధిలోనిమాగేచెరువుగ్రామంలోవిషాదం చోటు చేసుకుంది. పెద్దింటి నారాయణప్ప (67) అనే రైతు గురువారం సాయంత్రంతన పశువులను మేతకు తీసుకెళ్ళగ ఉన్నట్టుండి అడవి తేనేటీగలు నారాయణప్ప మీద దాడి చేసాయి.ఈ దాడిలో తీవ్ర గాయాలు పాలైన రైతు మృతి చెందడం జరిగింది.

# పల్లెకు పండగొచ్చింది...రోడ్లకు మహర్దశ వచ్చింది

రాప్తాడు నియోజకవర్గంలో సందడిగా పల్లె పండుగ – ప్రతి గ్రామానికి రోడ్లు వేస్తాం.. ఎమ్మెల్యే పరిటాల సునీత

మీ గ్రామాల్లో ఏ పనులు చేయాలో మీరే నిర్ణయించుకోండి – గ్రామ స్వరాజ్యం అంటే ఇదేనన్న ఎమ్మెల్యే పరిటాల సునీత





**రాప్తాడు,అక్టోబర్ 17, మనం న్యూస్ :**
మీ గ్రామాల్లో ఏ పని చేయాలన్నది మీరే నిర్ణయించుకోండి.. ప్రతి గ్రామానికి రోడ్లు వేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఆమె రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లి, పుల్లలరేవు గ్రామాల్లో పర్యటించారు. ముందుగా గొందిరెడ్డిపల్లి గ్రామానికి వచ్చిన సునీతకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. గొందిరెడ్డిపల్లి పంచాయతీ కేంద్రంలో 14.50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు భూమిపూజ చేశారు. అలాగే లక్ష రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన హై మాస్ లైట్లను కూడా ప్రారంభించారు. ఆతర్వాత పుల్లలరేవు గ్రామంలో కూడా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. 20.50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు, 6.90లక్షలతో మూడు గోకులం షెడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ముందుగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్ని నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతి రోజున గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరగడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో రాప్తాడు నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి కనిపించింద న్నారు. కానీ గత ఐదేళ్లలో గ్రామాలు సమస్యల వలయంలోకి వెళ్లాయన్నారు. కనీసం చిన్న డ్రైనేజీ సమస్య కూడా తీర్చిన పాపాన పోలేదన్నారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతనే గ్రామాల్లో అభివృద్ధి మొదలైందన్నారు. ముఖ్యంగా ఈ ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, ప్రధాన రహదారి సమస్య లేకుండా చేస్తామన్నారు. గ్రామ స్థులతాఐక్యంగా ఉండి.. మీ గ్రామంలో ఏ పనులు చేపట్టాలన్నది నిర్ణయించుకోవాలన్నారు. ప్రస్తుతం రాప్తాడుకు 25కోట్ల రూపాయలు వచ్చాయని.. ఈ పనులు పూర్తయ్యాక మరిన్ని నిధులు వస్తాయన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, అలాగే పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు వంటివి ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా.. వాటిన్నింటినీ పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని సునీత స్పష్టం చేశారు.

# ఘనంగా రత్నాకరుడు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

– భారీ బైక్ ర్యాలీ చేపట్టిన వాల్మీకి సోదరులు – ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాల్మీకుల చిరకాల కోరికను నెరవేర్చాలి

– వాల్మీకులను మోసం చేసిన గత ప్రభుత్వాలు – వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప



**రాయదుర్గం అక్టోబర్ 17 మనంన్యూస్ :**
రత్నాకరుడు అనే ఒక సాధారణ వ్యక్తి నారద మహర్షి ఉపదేశించిన తారక మంత్రం మరా.. మరా. మరా అంటూ రెండు మర్రిచెట్టులకు నీరు పోస్తూ మరా అంటూ రామ అనే వరకు మంత్రాన్ని జపిస్తూ యావత్ మానవాళి జీవితకాలంలో ఎలా కలిసి మెలిగి ఉండాలి, ఎలాంటి ఆచారాలను పాటించాలి అని రామాయణ గ్రంథాన్ని రచించిన మహనీయుడు రత్నాకరుడు మహర్షి వాల్మీకి.ఈయన సంస్కృతి సాహిత్యంలో సంపూర్ణ జ్ఞానం పొంది, వాల్మీకి మహర్షిగా మారిపోయారు. ఫలితంగా సమస్త మానవాళి ఆదర్శప్రాయమైన శ్రీ శ్రీ శ్రీ రామాయణ మహా కావ్యాన్ని సంస్కృతిలో రచించి సంస్కృత ఆదికవిగా పేరుపొందారు. అలాంటి యుగ పురుషుడు మహర్షి వాల్మీకి గా అవతరించిన రత్నాకరుడు జయంతి వేడుకలను నియోజకవర్గంలోనివాల్మీకి సోదర, సోదరిమనులు ఆధ్వర్యంలో కనేకల్, బొమ్మనహల్, డి. హీరెహాల్, గుమ్మగట్ట మండలాలలో ఘనంగా నిర్వహించారు. ఇక వివరాల్లోకి వెళితే రాయదుర్గం పట్టణంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు బండి కిష్టప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతక మునుపే కోటలో మారెమ్మ గుడి వాల్మీకి కళ్యాణ మంటపం నందు వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనం తరం అక్కడి నుండి వాల్మీకి కుటుంబ సభ్యులతో కలిసి, ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, వాల్మీకి సోదరులతో కలిసి బళ్లారి రోడ్డు చంద్రబాబు నాయుడు పార్క్ నందు గల భక్త కన్నప్ప విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా భక్త కన్నప్ప విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుండి టవర్ క్లాక్ వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ర్యాలీని విరమించుకున్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా వాల్మీకి విగ్రహం వద్ద గ్రిల్ ఏర్పాటు కు మలకల్యూర్ రోడ్ పై తోట సిద్దల పూజారి మూర్తయ్య తన వంతుగా 5 వేల 116 రూపాయలు విరాళం అసేవ సమితి సభ్యులకు అందజేశారు.అనంతరం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండికిష్టప్ప మాట్లాడుతూ వాల్మీకుల చిరకాల కోరిక అయిన ఎస్టీ పున రుద్ధరణను గత 60 సంవత్సరాలనుండి ప్రభుత్వాలను కోరుకుంటున్న వారి ఆశయాలను నీరుగా రుస్తూనే కాలయాపన గడిపారని మండిపడ్డారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు,గుమ్మనూరు జయరాం, పార్థ సారథి, వీరుపాక్షు లు అసెంబ్లీ సమావేశంలో వాల్మీకులు ఎస్టీ పునరుద్ధరణ విషయమై చర్చించాలని, పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారా యణ లోక్ సభ సమావేశంలో వాల్మీకుల చిరకాల కోరిక ఎస్టీ పునరుద్ధరణ పై చర్చించి వాల్మీకుల



ఆశయాలను నెరవేర్చాలని ఆయన కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఉన్న తేదేపా, జనసేన, బిజెపి పాలకులు కేంద్రంలోని ప్రభుత్వ పెద్దలను ఒప్పించి వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ ఆశయం నెరవేర్చాల కృషి చేసి ఏపీ రాష్ట్రంలోని వాల్మీకుల చిరకాల కోరికను నెరవేర్చి సహాయ సహకారాలు అందిస్తూ చేయూత నివ్వాలని ఆయన కోరారు.నరేంద్ర మోడీ కర్నూలు సభలో వాల్మీకులను ఎస్టీ జాబితా లో చేర్చుతానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని విన్న వించుకున్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి సహాయ కార్యదర్సులు పై తోట రఘు, గంగాధర, పై తోట ముత్తయ్య, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య,కమలాక్షుడు, బోయపాటి ప్రకాష్, రాయుడు, ఫణి,సభ్యులు సిద్దలింగప్ప, తిప్పే స్వామి, అజయ్ టైలర్, రఘు, మేస్త్రి మారెన్న, తలారి ధనుంజయ, మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, కౌన్సిలర్ పద్మజ, నాగేంద్ర, తిప్పేరుద్ర, హను మంతు, వాల్మీకి యూత్ నాయకుల బండి హరీష్, గోవిందు, సన్న,అంజినప్ప,దేవేంద్ర, వాల్మీకి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పొలంబడి కార్యక్రమం

రైతులకు వేరుశెనగ పంటపై అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి



**అమడగూరు అక్టోబర్ 17 మనన్యూస్ :** మండల పరిధి లోని చెర్లోపల్లి గ్రామంలో బుధవారం నాడు వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు వేరుశెనగ పంటలో ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను పెంచడం, ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలు పెంచడం రసాయన పురుగు మందులను అవసరం మీదకే వాడుతూ పండించిన పంట ఉత్పత్తులకు ఇండి గ్యాపు సర్టిఫికెట్ పొంది అధిక ధరలకు మార్కెటింగ్ సౌకర్యం రైతులు పొందగలరని తెలిపారు వేరుశెనగ పంటలో ట్రైకో డేర్మా విరిడితో విత్తన శుద్ధి చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు, ఆకు ముడత పొగాకు లద్దె పురుగు మరియు తిక్క ఆకు మచ్చ తెగులు లక్షణాలు వాటి నివారణ చర్యలు వివరించారు వేరుశనగ పూత దశలో ఉన్నప్పుడు ఎకరానికి 200 కేజీల జిప్సం వాడినచో గింజ బరువు నూనె శాతం పెంచుకొని అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమం లో హార్టీకల్చర్ అసిస్టెంట్ అపర్ణ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# ఖాదర్ పేట గ్రామంలో పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమం

**పామిడి అక్టోబర్ 17 మనన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని ఖాదర్ పేట గ్రామంలో పల్లె పండుగ వారోత్సవంలో భాగంగా 10 లక్షలతో అభివృద్ధి పనులు అలాగే సీసీ రోడ్లకు ఎంపిడిఓ ఈఓఆర్డి , భూమిపూజ నిర్వహిం చడం జరిగినది , వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పల్లెలలో పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టిన మహిత్తర కార్యక్రమం చేపట్టినారు అలాంటి కార్యక్రమాన్ని మనమంతా గౌరవించి దాన్ని సక్రమంగా అమలు అయ్యేలా చూసేది మన బాధ్యత అని వారన్నారు. ఈ కార్యక్రమానికిఎంపీడీవో, ఈఓఆర్డి ,మండల కన్వీనర్ ముసిలి రెడ్డి,ఆర్ఆర్ రమేష్, వైస్ ఎంపీపీ మహేష్, గ్రామ సర్పంచ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ నారాయణమ్మ ,సచివాలయ సిబ్బంది ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.



# వాల్మీకి జయంతి ఉత్సవం



**చిలమత్తూరు, అక్టోబర్ 17, మనన్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ వాల్మీకీ మహర్షి జయంతిని ప్రభుత్వ అధికారులు అధికారికంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను బోధించే మధుర కావ్యం రామాయణం అనీ, అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన శ్రీ వాల్మీకి మహర్షి అందరికీ దేవునితో సమానమనీ పేర్కొన్నారు. అలాంటి మహా మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప కార్యంగా భావిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేయ డానికి స్థల కేటాయింపు జరుగుతుందన్నారు. అదేవిధంగా భవన నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. మరోవైపు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిని పరిశీలించిన ఎంపీడీవో మునియప్ప

త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభం - అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

**అమడగూరు అక్టోబర్ 17 మనన్యూస్ :** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి చినుకు పడితే చెరువుల తలపిస్తుందని నివాస ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తరుణంలో ఎంపీడీవో మునియప్ప తొందరలోనే రోడ్డు విస్తరణ పనులు జరుపుతామని ప్రజలకు గురువారం నాడు భరోసా ఇచ్చారు. ఆయన అమడగూరు మండల కేంద్రం లోని ప్రధాన రహదారి పరిశీలించి తొందర్లోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని, ప్రజలకు భరోసా కల్పించారు. వర్షాకాల సమయంలో ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో వారి మనోభా వాలుఅర్థం చేసుకున్న తరుణంలో ఉన్నతాధికారుల



దృష్టికి తీసుకెళ్లి సమస్యను తొందరలోనే పరి ష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పంచాయతీ కార్మికులు నీరు నిల్వ ఉన్నచోట్ల బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, నివాస స్థలాల్లో బురద నిలువ నీరును తొలగించి ప్రజల రోగాల భారిన పడ కుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు ఆదేశం చడం అయినది. వర్షా బావ పరిస్థితుల్లో అధికారులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండా లని, నివాస స్థలాల్లో ఉన్న కరెంటు స్తంభాలను కరెంటు వైర్లను తాకరాదని, అప్రమత్తంగా మెలుచుకోవాలని, భారీ వర్షాలు కారణంగా మండల కేంద్రంలో చెట్ల క్రింది గాని కరెంటుస్తంభాల వద్ద గాని గుమికూడి ఉండవద్దని, తగు జాగ్రత్తలు ప్రజలు పాటించాలని ఎంపీడీఓ కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునియప్ప, పంచాయతీ సెక్రెటరీ మమత, పాల్గొన్నారు.

# వర్షంలోనూ జై వాల్మీకి

- ఓ పండుగలా జయంతి వేడుకలు - పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తజనం
- మండల వ్యాప్తంగా పలుచోట్ల నేతల అన్నదానాలు



**బుక్కరాయసముద్రం అక్టోబర్ 17, మనన్యూస్ :** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణం వద్ద ఉన్న వాల్మీకి దేవాలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ వేడుకలు ఓ పండుగలా పెద్ద ఎత్తున భక్తజనం తరలివచ్చి జరుపుకున్నారు. వర్షాన్ని లెక్కచేయ కుండా భక్తజనం తరలివచ్చి పూజలు నిర్వహి ంచి, చందాలను సమర్పించారు. అన్నదానం వాల్మీకి జయంతి వేడుకలకు తరలివచ్చిన భక్త జనానికి మల్లెన్న శ్రీనివాసులు, సాకే నారాయణస్వామి తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.



# ఉపాధ్యాయ శిక్షణా తరగతులు కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించండి

ఎస్టీయు సంఘం నాయకులు డిమాండ్



**అనంతపురం, అక్టోబర్ 17, మనన్యూస్ :** జిల్లా వ్యాప్తంగా 1, 2 తరగతులు బోధించు ఉపాధ్యాయులకు ఇచ్చే ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్ర మాన్ని స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజ నేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1,2 తరగతులు బోధించు సెకండరీగ్రేడ్ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యా లు పెంపొందించే ఆలోచనతో జ్ఞాన ప్రకాశ్ 60 రోజుల సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా మొదటి విడత ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులను అక్టోబర్ 21 నుండి 26 వరకు అనంతపురం, కర్నూలు జిల్లాల ఉపాధ్యా యులకు విద్యాభారతి డీఎడ్ కాలేజ్, బుక్కరాయ సముద్రం నందు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలోచాలాప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు బోధనకు దూరమయ్యే పరిస్థితి ఉంది. బోధనేతర కార్యక్రమాలు ఇప్పటికే ఎక్కువగా ఉన్న పరిస్థితిలో ఈ శిక్షణా కార్యక్రమం వలన మరిన్ని రోజులు బోధనకు దూరమయ్యే పరిస్థితి ఉన్నదని తెలిపారు. రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ నిర్వహణ వలన ఉపాధ్యాయులు బోధనకు దూరమవ్వడమే కాక అనారోగ్యసమస్యఉన్న ఉపాధ్యాయులు, మహిళలు, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, దీర్ఘకాలిక అనారోగ్యసమస్యలు ఉన్న ఉపాధ్యా యులు ఇతరత్రా సమస్యలున్న వారు శిక్షణలో పాల్గొనడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని తెలియ జేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ రద్దుచేసి ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమాన్ని స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎంపీడీవో నరేంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన సచివాలయ ఉద్యోగులు

**గోరంట్ల అక్టోబర్ 17 మనన్యూస్ :** గోరంట్ల మండలంలో 20 గ్రామ సచివాలయాలపరిధిలో విధులు నిర్వహిస్తున్న సంక్షేమ మరియు విద్యా సహాయకులుగోరంట్లఎంపీడీవోగాబాధ్యతలు తీసుకున్న నరేంద్రను ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారుఎంపీడీవోకుపూలమాలలతోసత్కరించిదుశ్శాలువతోఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలోసీనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, జూనియర్ అసిస్టెంట్నిరంజన్‌రెడ్డి,సంక్షేమవిద్యాసహాయకులుపవన్ కుమార్, రాఘవేంద్ర రెడ్డి,చంద్రమోహన్,మదన్‌మోహన్,నాగరాజునాయక్,షబ్రీన్, శ్రావణి బాయి, గౌతమి,చంద్రకళ,మధులత,హరిచందన,శిరీష,వెంకటేశ్వరి పాల్గొన్నారు.



# రామాయణం స్ఫూర్తితో మానవతా విలువలు పెంపొందించుకోవాలి

- వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో బీసీ నేత భాస్కర్‌బాబు

**అనంతపురం, అక్టోబర్ 17 మనన్యూస్ :** వాల్మీకి మహర్షి రచించిన రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగాగురువారం నగరంలోని పాతవూరులో పవర్ ఆఫీస్ వద్దనున్న వాల్మీకి మహర్షి విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లా డుతూ మానవతా విలువలను, ఉన్న తమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణం అని అన్నారు. యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి సమాజానికి అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్ర మంలో సంఘం రాష్ట్ర యువసేన అధ్యక్షులు



వాల్మీకి హరి, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, అనం తపురం జిల్లా యువజన అధ్యక్షులు మనోజ్ కుమార్, బీసీ కులాల నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో వాల్మీకి జయంతి



**బొమ్మనహాల్ అక్టోబర్ 17 మనంన్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నేతృత్వం లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామాయణ రచయిత, యుగ పురుషుడు రత్నాకరుడు వాల్మీకి జయంతి వేడుకలను సమస్త మానవాలి జరుపుకోవాలని తహసీల్దార్ పేర్కొన్నారు.రామాయణ గ్రంథంలో యావత్ మానవాలి ఎలాంటి ఆచారాలను పాటించాలి, ఎలా మెలగాలి అని సంపూర్ణ జ్ఞానంతోరచించారనిఅన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ రెవిన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నింబగల్లులో పల్లె పండుగ వారోత్సవాలు



**ఉరవకొండ, అక్టోబర్ 17, మనంన్యూస్:** ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో గురువారం పల్లె పండుగ పంచాయతీ వారోత్స వాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో బీవీ రవి ప్రసాద్ రూ. 17 లక్షలకు సంబంధించి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం గ్రామాల అభి వృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని గుర్తించి గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామంలోని బీసీ కాలనీతోపాటు ప్రజలకు రాకపోకలకు అవసరమున్న చోట సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొంకా భగవాన్, సిద్ధప్ప, జెట్టిఅన్వేష్, నేలపాటి నూతన్, బీఎం మణికంఠ,కొంకా ప్రహ్లాద,ఎస్సీ సెల్ నాయకులు గోవిందు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెడపల్లిలో వాల్మీకి విగ్రహం ప్రతిష్ట మహోత్సవం

**పుట్టపర్తి అక్టోబర్17 మనంన్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్ఠిం చారు. గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం ప్రతినిధులు ఈ విగ్రహ ఏర్పాటుకు కృషి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వాల్మీకి మహర్షి ప్రత్యేక పూజలు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఎర్ర భాస్కర్, ప్రస్తుతం పుట్టపర్తి ఎంపీపీ ఏ.వి రమణ రెడ్డి దుద్దుకుంట వెంకటరమణ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి లక్ష్మీనారాయణ పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న చైర్మన్ వాల్మీకి గంగాద్రి జడ్పీటిసి లక్ష్మీ నరసమ్మ మాజీ సర్పంచ్ శ్రీరామ్ నాయక్ డాక్టర్ రాఘవేంద్ర వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు కదిరి బంగారు కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బంగారు కృష్ణమూర్తి మాట్లాడుతూ వాల్మీకి సంఘాలను ఏర్పాటు పూర్తి చేసి సంఘాలను బలోపేతం చేసి ప్రభుత్వం ద్వారా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రస్తుత ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని వాల్మీకి సోదరులకు తెలియజేసి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెడపల్లి పంచాయితీ వాల్మీకి సోదరులు సొసైటీ ఆక్కులప్ప లక్ష్మీనారాయణ, జి నాగప్ప ముద్దుల మహానంద మాజీ సైనికుడు టీ మనోహర్ చెన్నకేశవులు పెద్ద ఆంజనేయులు వీర చిన్నప్ప చెంగల చెన్రాయుడు బిసి వనమకులప్ప ,చెన్న కృష్ణ కేశవ జయచంద్ర కే లక్ష్మీపతి బి బి నాగేష్, మనీ, యోగి పాల్గొన్నారు.




## గ్రంథాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**చిలమత్తూరు, అక్టోబర్ 17, మనంన్యూస్ :** పురాణ భారతీయ ఇతిహాస గ్రంథం రామా యణాన్ని రచించిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను చిలమత్తూరు గ్రంథాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ హిందూ పురాణాలలో గొప్ప ఋషులలో శ్రీ వాల్మీకి మహర్షి ఒకరని తెలిపారు. మహర్షి రచనలలో రామాయణం ఒక గొప్ప కావ్యమని అన్నారు. అలాంటి మహత్తర గ్రంథాన్ని లిఖించిన మహర్షి వాల్మీకి జయంతిని జరుపు కోవడం ఆనందదాయకమన్నారు. ప్రార్థన చేయ డానికి, రామాయణం నుండి పద్యాలను పఠించ డానికి, ఇతిహాసం బోధించే పాఠాలూ,ఆదర్శాలూ పరిగణనలోకి తీసుకునే రోజు అని తెలిపారు. జ్ఞానం,నైతికథరామాయణంనేర్పినశాశ్వత పాఠా లని అన్నారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి దేవాలయం గురించిన తెలిపారు. వాల్మీకి మహర్షి దేవాలయంచెన్నైలోని తిరువాన్మియూర్‌లో ఉందని, ఇది 1,300 సంవత్సరాల పురాతన దేవాలయని తెలిపారు. రామాయణాన్ని పూర్తి చేసిన తర్వాత మహర్షిఈప్రదేశంలో విశ్రాంతి తీసుకున్నారన్నారు. ఇక్కడ ప్రతి సంవత్సరం మార్చిలో బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తారని అన్నారు. ప్రతినెలా పౌర్ణమి రోజున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి రాజు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## వాల్మీకి సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**పామిడి అక్టోబర్ 17 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని వాల్మీకి సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. భారతదేశంలో కుటుంబ వ్యవస్థ ఇంత పటిష్టంగా ఉందంటే అది రామాయణంతోనేనని పితృవాక్య పరిపాలన. ఒకే భార్య, ఒక బాణం, ఒకే మాట అనేది రామాయణం నుంచి వచ్చిందేనని .అలాంటి ఆది కావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతి ని నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని భారతదేశంలో కుటుంబ వ్యవస్థ ఇంత పటిష్టంగా ఉందంటే అది రామాయణంతోనేనని . పితృవాక్య పరిపాలన. ఒకే భార్య, ఒక బాణం, ఒకే మాట అనేది రామాయణం నుంచి వచ్చిందేనని .అలాంటి ఆది కావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతి ని నేడు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని,స్థానిక వాల్మీకి సోదరులు కలిసి బస్టాండ్ సర్కిల్‌లో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



వారు మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా వాల్మీకి జయంతి జరుపు తున్నందుకు సంతోషంగా ఉందని.ఈ కార్యక్రమంలో స్థానిక వాల్మీకి సోదరులు,స్థానిక టిడిపి బిజెపి జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## శ్రీ వాల్మీకి మహర్షికి ఘన నివాళులు

– వైకాపా సమన్వయకర్త ఈరలకప్ప



**మడకశిర, అక్టోబర్ 17,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహంకు వైసిపి సమన్వయ కర్త ఈరలక్కప్ప పూలమాల వేసి ఘన నివాళులు అర్పించాడు. వాల్మీకి జయంతి వేడుకలను పురస్కరించుకుని వైసిపి ఆధ్వర్యంలో గురువారం నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకిమహర్షిసేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీనరసమ్మ తనయుడు జయరాజ్,వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర,అన్సర్ ఖాన్,వైకాపా నాయకులు సత్యనారాయణ, నాగరాజుగౌడ్,సతీష్ రెడ్డి,నాగరాజు,తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భూమానందశ్రమంలో పౌర్ణమి వేడుకలు

– వాస్తు పండిత్ ధనుంజయస్వామి

**మడకశిర, అక్టోబర్ 17,మనంన్యూస్:** మడకశిర పట్టణం సమీపంలోని పెనుకొండ రోడ్డులో గల భూమానందాశ్రమంలో గురువారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆశ్రమం వ్యవస్థాపకులు ప్రముఖ వాస్తు పండిత్ ధనుంజయ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ పౌర్ణమిసందర్భంగాఆశ్రమంలోభక్తిశ్రద్ధలతోభజన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ప్రత్యేక పూజలు జరిపి మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం వినియోగించారు.ఆశ్రమంఅద్వర్యంలోభక్తులకుఅన్నదానోహంనిర్వహిం చడం జరిగిందన్నారు.కార్యక్రమంలోవివిధప్రాంతాలనుంచిభక్తులు పాల్గొన్నారు.



## పల్లెపండుగ పంచాయతీ వారిత్సవాలను సద్వినియోగం చేసుకోండి

– రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ పాండురంగప్ప




**రొళ్ల, అక్టోబర్ 17,మనంన్యూస్:** ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మకంగా చేపట్టిన పల్లెపండుగ, పంచాయతీ వారోత్సవాలను సద్వినియోగం చేసుకో వాల్సిందిగా రాష్ట్ర కుంచిటివక్కలిగా సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్ప తెలిపారు.రొళ్ల మండలం, పంచాయతీ కేంద్రమైన హులికుంటలో గురువారం పల్లెపండుగ, పంచాయతీ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణంనకు ఆయన భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని దీనిలో భాగంగానే సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దాసిరెడ్డి, నాయకులు గురుమూర్తి, రవికుమార్, రామకృష్ణ, భరత్, మండలపరిషత్ ఏఓ ప్రసాద్, ఉపాధిహామీ పథకం ఏపీఓ ఓబుళప్ప, టెక్నీకల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది,తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇంచార్జి రంగనాథ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**మడకశిర, అక్టోబర్ 17,మనంన్యూస్:** ప్రకృతి వ్యవసాయం అమరాపురం మండలం, తమ్మడేపల్లి యూనిట్ ఇంచార్జి రంగనాథ్ ఇటీవలే గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ప్రకృతి వ్యవసాయం శ్రీ సత్య సాయి జిల్లా డీపీఎం వారి ఆదేశాలుమేరకు మడకశిర నియోజకవర్గంలోని 5మండలాల్లో ప్రకృతి వ్యవసాయం శాఖలో పనిచేస్తున్న సిబ్బంది మానవతాదృష్టితో రూ 60వేలు మృతుని కుటుంబానికి గురువారం ఆర్థిక సహాయం అందించినట్లు ప్రకృతి వ్యవసాయం శాఖ మడకశిర డివిజన్ ఇంచార్జి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూవిధులునిర్వహణలోభాగంగా తన స్వగ్రామ మైన గుర్రపుకొండ నుంచి తమ్మడేపల్లికి వస్తున్న సందర్భంలో రంగనాథ్ కు మార్గ మధ్యలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషయం



తెల్సిందేనన్నారు. ఈ నేపథ్యంలో డీపీఎం వారి సూచనలు, సలహాలు మేరకు మడకశిర డివిజన్‌లో పనిచేస్తున్న ప్రకృతి సిబ్బంది అందరి కలసి రూ 60 వేలునగదునుమృతుని భార్యకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ అనుబంధ శాఖ మడకశిర డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక వర్షాలకు అపార నష్టం

– వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం



**పుట్టపర్తి అక్టోబర్ 17 మనంన్యూస్ :** తుఫాను కారణంగా అధిక వర్షాలు పడడంతో వేరుశనగ రైతు మండలంలో అపార నష్టం వాటిల్లిందనీ వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం తెలిపారు. పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి నిడి మామిడి, చెర్లోపల్లి, కోట్లపల్లి గ్రామాల్లో వేరుశనగ , వరి పంటలుపంటలు వేసిన 31 మంది రైతులకు చెందిన 19.37 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. వేరుశనగ పంట వాదులపైనే గత నాలుగు రోజుల నుండి తడుస్తూ ఉండడంతో పూర్తిగా వేరుశనగ కట్టి, కాయలు తడిసిపోవడంతో నాశనమైందని, వేరుశనగ కాయలకు సైతం నష్టం వాటిలిందని తెలిపారు. అంతేకాక మండలంలోని 7.69 హెక్టార్లలో కోతకు వచ్చిన వరికి నష్టం వాటిల్లిందని, 11.69 హెక్టార్లలో వేరుశనగ పంట పూర్తిగా దెబ్బతిన్నని తెలిపారు. కావున వేరుశనగ వేసిన రైతులు వర్షాలు పూర్తిగా నిలిచిపోయిన తర్వాత పంటను తొలగించుకోవాలని సూచించారు.

# మందలపల్లిలో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు



**గుడిబండ, అక్టోబర్ 17,మనంన్యూస్:** గుడిబండ మండలం, పంచాయతీ కేంద్రమైన మందలపల్లిలో గురువారం పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీఓ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే సీసీ రోడ్డు నిర్మాణంనకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ భార్గవి, సచివాలయ సిబ్బంది,టెక్నీకల్ అసిస్టెంట్ లోకేష్, ఫీల్డ్ అసిస్టెంట్,అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు,ప్రజలు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి జయంతోత్సవంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర, అక్టోబర్ 17,మనంన్యూస్:** ఉమ్మడి అనంతపురము జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి వేడుకల్లో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు హాజరయ్యారు. ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే రాజు మహర్షి విగ్రహంనకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అనంతపురం పట్టణంలోని బల్లా కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి వాల్మీకి జయంతోత్సవ వేడుకలు సభలో ఆయన మాట్లాడుతూ మహర్షి సేవలను కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషితో ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా మహర్షి జయంతి వేడుకలు నిర్వహించడమనందరిఅదృష్టమన్నారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి అనంత పురముజిల్లాఎంపిలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# చేనేత సమస్యల పరిష్కారం కోసం తరలిరండి

– 19న చేనేత జౌళి శాఖ మంత్రితో ఆత్మీయ సమావేశం – కలిసికట్టుగా, ఐక్యమత్యంతో చేనేత కార్మికులు, చేనేత వ్యాపారస్తులు పెద్ద ఎత్తున తరలిరండి



**ధర్మవరం అక్టోబర్ 17 మనంన్యూస్ :** చేనేత సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19వ తేదీన పట్టణంలోని మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ ఆత్మీయ సమావేశానికి చేనేత జౌలీ శాఖ రాష్ట్ర మంత్రి సవిత, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ రానున్నారని పట్టు చీరల తయారీ, వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి, జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ, గౌరవ అధ్యక్షులు కలవల రాంకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్బిఐ కాలనీలోని జయశ్రీ స్వగృహంలో విలేకరుల సమావేశాన్ని వారు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2047 లో అభివృద్ధి పథంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూసుకు వెళుతున్నారని, ఇందులో భాగంగానే వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ రెండవ స్థానంలో దేశంలో ఉందని, ఈ చేనేత పరిశ్రమను అన్ని రకాలుగా ఆదుకునేందుకు భద్రత కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృత నిశ్చయముతో ఉన్నారని, ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా చేనేత మంత్రికి తగిన ఆదేశాలు వచ్చినందున ఈనెల 19వ తేదీన ఆత్మీయ సమావేశాన్ని మారుతి రాఘవేంద్ర కళ్యాణ మండపంలో మధ్యాహ్నం రెండున్నర గంటలకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. చేనేత కార్మికులు చేనేత పరిశ్రమ జీవన విధానమును మెరుగుపరుచుటకు నేరుగా చేనేత కార్మికులతో, చేనేత వ్యాపారస్తులతో మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. చేనేత మంత్రితో మన సమస్యలు తెలుపుకున్న తర్వాత వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి అభివృద్ధి బాటలో ధర్మవరం నడిచేందుకు కృషి చేస్తారని వారు తెలిపారు. గతంలో ఇటువంటి మంత్రితో ఆత్మీయ సమావేశం ఎప్పుడు జరగలేదని, కావున ధర్మవరం ప్రజలు, చేనేత కార్మికులు, వ్యాపారస్తులు తదితర సంస్థలు పెద్ద ఎత్తున తరలి వచ్చినప్పుడే మన సమస్యలు పూర్తి దశలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశం అభివృద్ధికి బాట అవుతుందని, భవిష్యత్తుకు మరింత పునాది ఉండే అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో చేనేతను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత నేడు అందరిమీద ఉంది అని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా వ్యాపార పరంగా నేడు ధర్మవరం తీవ్ర సంక్షోభంలో ఉంది అని, వందల సంవత్సరాలుగా ధర్మారంలో చేనేత పరిశ్రమలు నమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. చేనేత కార్మికుల ఆత్మహత్యల పరంపరను నివారించాల్సిన బాధ్యత అందరిమీద ఉందని తెలిపారు. రాజకీయ అండదండలతో పాటు ప్రభుత్వం కూడా మనకు అండలు ఉన్నప్పుడే కార్మికులకు, వీవర్స్ కు, వ్యాపారస్తులకు న్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు. మన సమస్యలను ఒక వినతి పత్రం ద్వారా చేనేత మంత్రి సవితమ్మకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను చేనేత పరిశ్రమ కూడా ఇవ్వాలని వారు తెలిపారు. అభద్రతాభావంతో నేడు ధర్మవరం పట్టణ వ్యాపారస్తులు వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ఎదుగుదల లేక, వేరే వృత్తి చేతకాక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. కావున ఈనెల 19వ తేదీన చేపట్టిన ఆత్మీయ సమావేశానికి పట్టణంలోని చేనేత కార్మికులు, వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలా ప్రభాకర్, పల్లా నవీన్ కుమార్, గడ్డం పార్థసారథి, నీలూరి శ్రీనివాసులు, గిర్రాజు శశిధర్, గుండా పుల్లయ్య, గుద్దటీ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఏపీజిఎల్ఐ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

– రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కోనంకి అశోక్ కుమార్‌కు వినతిపత్రం



**పుట్టపర్తి అక్టోబర్ 17 మనంన్యూస్ :** ఏపీజిఎల్ఐ కార్యాలయంలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ పక్షాన ఎపిజిఎల్ఐ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ టి భాస్కర్ ని కలిసి సమస్యల వినతిపత్రం అందజేశారు. సందర్భంగా సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కోనంకి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు సీనియర్ నాయకులు పి. రవికుమార్, గోపాల్ నాయక్, ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగ శేషణ, కుల్లాయి రెడ్డి, నాగేంద్ర, నాగరాజు, రఫీ,పుల్లప్ప తదితరులు పాల్గొన్నారు. ఏపీజిఎలఐ ద్వారా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు మెచ్యూరిటీ అయిన బాండ్స్ ను సకాలంలో క్లైమ్ సెటిల్మెంట్స్ చేయడం, పేరుకు ఆన్లైన్ అయినప్పటికీ చాలా సమయం తీసుకుంటుంది గత ఆరు నెలలుగా ఉపాధ్యాయుల యొక్క మెచ్యూరిటీ క్లెయిమ్స్ ఏపీజిఎల్ఐ ఆఫీస్ నందు మేకర్, చెక్కర్, అప్రూవర్ లాగిన్ నందు పెండింగ్లో ఉంచడం జరిగినదనీ నూతనంగా ఏపీజేఎల్ఐ ప్రీమియం మొత్తాన్ని పెంచిన ఉపాధ్యాయుల యొక్క కొత్త బాండ్స్ అసంపూర్తిగా జనరేట్ కావడం జరిగినది వాటిలోని తప్పులను సరి చేసేందుకు సరైన నిబంధన నియమాల్ని రూపొందించలేదనీ, తద్వారా కొత్తగా జారీ చేయబడ్డ ఏపీజేఎల్ఐ బాండ్స్ అన్ని తప్పుల తడకగా ఉన్నవి వివిధ అవసరాల రీత్యా ఉద్యోగ ఉపాధ్యాయులు ఏపీ జి ఎల్ ఐ లోన్స్ కు అప్లై చేయడం జరిగినదనీ, గత ఆరు నెలలుగా లోన్స్ ను ఇప్పటివరకు విడుదల చేయకపోవడం , అప్లికేషన్స్ను త్వరితగతిన పూర్తి చేసి ఏపీజేఎల్ఐ లోన్లు విడుదల చేయాలనీ, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

# సనాతన ధర్మ వ్యాప్తి కోసం శ్రీ క్రిష్ణ దేవరాయల కృషి అమోఘం

– చరిత్ర కారుడు మైనాస్వామి

**గోరంట్ల అక్టోబర్ 17 మనంన్యూస్ :** సనాతన ధర్మ వ్యాప్తి కోసం విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీ క్రిష్ణ దేవరాయలు విశేషంగా కృషి చేశారని చరిత్రకారుడు మైనాస్వామి తెలిపారు.శ్రీ క్రిష్ణదేవ రాయల వారి 495 వ వర్ధంతి సందర్భంగా గోరంట్ల పట్టణంలోని మాధవరాయల గుడిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విజయనగర సామ్రాజ్యమంతటా ఆలయాలను నిర్మించడం –విస్తరించడం ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ కోసం విజయనగర ప్రభువు ఎంతగానో పాటుపడ్డారని చరిత్రకారుడు కొనియాడారు. సనాతన ధర్మ సంప్రదాయాలను ఆచరించడం ద్వారా ప్రజలు గొప్ప జీవితాలను గడిపారన్నారు. గుడి కేవలం భక్తి మార్గానికి మాత్రమే కాకుండా పరిపాలన కేంద్రంగా, విద్యాలయంగా, వైద్యాలయంగా ఉపయోగపడినట్లు ఆధారాలతో సహా మైనాస్వామి వివరించారు. రాయలవారు అనుసరించిన ధర్మ తత్వం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. శాసనాల గురించి–అందులోని అంశాల గురించి సభికులకు విపులంగా తెలియచేశారు. మాధవరాయల గుడి మహా మండపంలోని రాయలవారి(సామాన్య శకం 1524) శాసనాలను చదివివినిపించారు. శాసనం లో శ్రీ క్రిష్ణ దేవరాయల కుమారుడు 'తిరుమల దేవ రాయలు రాజ్యం చేయుచుండగా' అని వుండడాన్ని తెలుసుకొని ఆహుతులు ఆశ్చర్యానికి లోనయ్యారు. రాయల వారి చిత్ర పటానికి మరియు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కాగా రాయలవారి ధీరత్వం వల్ల విజయనగర సామ్రాజ్యంలో ప్రజలు సుఖశాంతుల తో వర్ధిల్లి నట్టు చరిత్రకారుడు తెలిపారు. ఉదయగిరి రాయచూరు యుద్ధాలు మినహా



శ్రీకృష్ణదేవరాయల వారు పెద్దగా యుద్ధాలకు ఆస్కారం ఇవ్వలేదు ఆయన సైన్యాన్ని రక్షణ పద్ధతులను చూసి తెలుసుకొని శత్రు రాజులు యుద్ధాలనువిరమించుకొని రాయలకు సామంతులైన సంఘటనలు మైనా స్వామి తెలిపారు, ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు జగదీష్,సుధాకర రెడ్డి,ఈశ్వరరెడ్డి, రాయల సేవా సమితి నాయకులు రామప్ప,సూరి,నాగభూషణ ,విశ్రాంత ఉద్యోగులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాడేపల్లి వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**అనంతపురం అక్టోబర్ 17 మనం న్యూస్ :** ఆదికవి మహా ఋషి వాల్మీకి జయంతి వేడుకలు తాడేపల్లిగూడెం వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, వాల్మీకి కులాల అనుబంధ విభాగపు రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు వాల్మీకి మహర్షికి నివాళు లర్పించారు. భారతదేశం గర్వించదగిన రామాయణం వంటి ఇతిహాసాలను, రచించిన వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పలువురు కొనియాడారు.



# తాగునీటి పైపులు లీకేజులు లేకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ టెలిఫోన్ కార్యక్రమం ద్వారా బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో జిల్లాలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, నివేదికల సిద్ధం చేయుట, ప్రజలను లోతంటూ ప్రాంతాల ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించడం, శానిటేషన్ పై, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అవగాహన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ దిశ దశ నిర్దేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రజలను అతిసారం బారిన పడకుండా ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు.డయేరియా వ్యాధి రాకుండా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు, సమాచారం అందిన వెంటనే గ్రామంలోనే వైద్యశిబిరం ఏర్పాటు చేసి బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. నీరును వేడి చేసి తాగవలెనని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు, వైద్యాధికారులు, పంచాయతీరాజ్, గ్రామీణనీటి సరఫరా విభాగాల అధికారులగ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణ పనులపై,వైద్య సేవలపై ప్రతిరోజు నాకు నివేదిక అందజేయాలని తెలిపారు తాగునీటి పథకాల ద్వారా సరఫరా అవుతున్న నీటి నాణ్యతపై నివేదిక అందజేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి పైపులు ఎక్కడ కూడా లీకేజ్ జరగకూడదు, లీకేజ్ జరిగిన వాటిని ముందుగా గుర్తించి మరమ్మత్తు పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమరాపురం, ధర్మవరం, ఆముదాలగుంట, పెనుగొండ, చెరువులలో నీటి సామర్థ్యం గురించి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో ఎన్ఎస్ గేటు ,పుట్టపర్తి, ధర్మవరం, వెల్దుర్తి, మడకశిర, ఆగలి, మండలాల ప్రధాన కేంద్రాలలో కల్వర్టు పనులు పూర్తిచేయాలని, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు, హౌసింగ్, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు పర్యవేక్షణలో ఆస్తి నష్టం పై సమగ్ర నివేదికలు క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని తెలిపారు, డిపిఓ ఆధ్వర్యంలో శానిటేషన్ పై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని ఆదేశించారు, 104, 102, 108, వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు, డి సిహెచ్ ఓ ఆధ్వర్యంలో పది పడకల ఉండే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు సంబందిత ఆర్డీవోలు భారీ వర్షాలలో ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా, నదీ పరివాహక ప్రాంతాలలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, ఆర్డీవోలు, ఆర్ అండ్ బి, పంచా యతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, జిల్లా వైద్య శాఖ అధికారి, డిసిహెచ్ఓ, వ్యవసాయఅనుబంధ రంగాల అధికారులు, డీఎస్ఓ, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ నుంచి హజ్ యాత్ర కొనసాగించండి

తీసుకెళ్లగా విజయవాడ విమానాశ్రయం నుండే హజ్ యాత్రకు వెళ్లేలా చర్యలు చేపట్టారన్నారు. హైదరాబాద్, బెంగుళూరు విమానాశ్రయాలతో పోల్చితే విజయవాడ విమానాశ్రయం నుండి వెళ్లే ఒక్కో హజ్ యాత్రికులపై పడే రూ.83 వేలు అదనపు భారం పడుతుండటంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.14.50 కోట్ల నిధులు విడుదల చేసి 1771 మంది హజ్ యాత్రికులకు రూ.83 వేలు అదనపు భారం లేకుండా ఆర్థికంగా అండగా నిలిచారన్నారు. 2022-2023 హజ్ యాత్రికులకు ఆర్థిక సాయంగా 2873 మందికి రూ,19.52 కోట్లు అందించారన్నారు. అదే విధంగా 2024 లో హజ్ యాత్రికులకు ఆర్థిక సాయం కోసం రూ.14.04 కోట్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ద్వారా విడుదల చేశారని, అయితే రాష్ట్రం నుండి హజ్ యాత్రకు వెళ్లిన 1797 మందికి రూ.9.40 కోట్లు అందాల్సి ఉన్నా నేటికి వారికి అందలేదని,రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి స్పందించి ఆ నిధులను విడుదల చేయించాలని సూచించారు. అదే విధంగా ఈ యేడాది విజయవాడ నుండి హజ్ యాత్రకు వెళ్లేందుకు రాష్ట్రం నుంచి కేవలం 101 మంది మాత్రమే నమోదు చేయించుకున్నారని అదనపు ఆర్థిక భారం రాష్ట్రం నుండి అందుతుందో లేదో అన్న భరోసా లేకనే ఎక్కువ మంది ఆసక్తి చూపడం లేదన్నారు. గత ఎన్నికల సమయంలో హజ్ యాత్రకు వెళ్లేందుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తామని కూటమి నేతలు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు అండగా నిలవడం, అభివృద్ధికి కృషి చేసింది వైఎస్ కుటుంబం మాత్రమేనన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు విద్య, ఉపాధి రంగాలలో అందిస్తే, ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 5 ఏళ్ల పాటు దానిని కొనసాగించడంతో పాటు రాజకీయ ప్రాధాన్యత కల్పించి చట్ట సభల్లో ను,రాజ్యాంగ బద్ధ పదవుల లోను, నామినేటెడ్ పదవులలోను ముస్లిం మైనారిటీలకు అమలు చేసి అండగా నిలిచార న్నారు. ఇప్పటికైనా కూటమి నేతలు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగంజిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే విజయవాడ నుంచి యాత్రకు వెళ్లేందుకు అవకాశం కల్పించారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ముస్లింల పట్ల పూర్తి చిత్తశుద్ధితో వ్యవహరించిందని ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అందించిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. హజ్ యాత్రకు వెళ్లిన వారికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించేలా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలోని మైనార్టీ పెద్దలు వాటిపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ముస్లిం మైనార్టీలకు అందించే పథకాల గురించి ప్రశ్నిస్తే ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు సమాధానం చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, ఇషాక్, రహంతుల్లా నాయకులు హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.

# రామాయణం ద్వారా ధర్మాన్ని చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి



**పుట్టపర్తి అక్టోబర్ 17 మనంన్యూస్ :** రామాయణం ద్వారా ఇతిహాస గ్రంథాన్ని రచించి ధర్మాన్ని చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షిని వారి యొక్క జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న కొనియాడారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ, భారతదేశం గొప్ప తనాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తులను మనమందరం స్మరించుకోవాలని, ఈరోజు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో గొప్ప విషయమని, వాల్మీకి మహర్షి లాంటి మహోన్నత వ్యక్తి యొక్క జీవితం, రచనలు, కావ్యాలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని జిల్లా ఎస్పీ కోరారు.

# టిడిపి సీనియర్ నాయకులు ఉలియప్ప మృతి



**రొళ్ల, అక్టోబర్ 17,మనంన్యూస్:** రోళ్ళ మండలం వన్నప్ప పాళ్యం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఉలియప్ప గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మడకశిర టిడిపి ఇంచార్జ్ తిప్పేస్వామి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప తదితరులు మృతుని స్వగ్రామం చేరుకుని మృతుడు ఉలియప్ప భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని కోరుకున్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముున్సిపల్ రెవెన్యూ ఆదాయాన్ని పెంచేందుకు అధికారులు, సిబ్బంది కీలక పాత్రధారులే

### మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

**ధర్మవరం అక్టోబర్ 17 మనంన్యూస్ :** మున్సిపల్ రెవెన్యూ ఆదాయం పెంచుటలో అధికారులు సిబ్బంది కీలక పాత్రధారులు అని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులతోఆస్తిపన్నునీటిపన్ను సేకరణలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తక్కువ అంచనా వేసిన ఆస్తులను గుర్తించేందుకుసర్వేనిర్వహించాలని,ఆదాయ లీకేజీని నిరోధిం చేందుకుపన్నులువిధించాలని,పన్నులసేకరణలోసామర్థ్యాన్ని తప్పక పెంచా లని తెలిపారు. కార్యక్రమంలోపన్నుసేకరణనుసరళతరం చేయడంలో ఆదాయ మునుపెంచడంలో సమర్థవంతమైన పరిపాలనలో దోహదం అవుతుందని తెలిపారు. మొండి బకాయిల విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని తెలిపారు..



# ఘనంగా ఎంపీడీవో కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి

**డి. హిరేహాల్ అక్టోబర్ 17 మనంన్యూస్ :** మండల కేంద్రం లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల డెవలప్మెంట్ అధికారి దాసానాయక్ఆధ్వర్యంలోఘనంగావాల్మీకిజయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూల మాలా వేసి ఘన నివాళులుఅర్పించారు.అనంతరంఆయనమాట్లాడుతూరామాయణ రచయిత రూపకర్త వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన నామస్మరణం స్మరించడమే ఎంతో గొప్పదనిఆయనచేసినగీతోఉపదేశంమనంతలుచుకుంటూ ఆయన ఆశీస్సులు అందరికీలభించాలనిఆయనప్రార్థించారుఏవోబలరాంరావుసీనియర్ అసిస్టెంట్‌వెంకటేశులుపంచాయతీ కార్యదర్శి రాజు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



# పండమేటి రాయుడు ఆలయ అభివృద్ధికి కృషి

### నూతన కమిటీ ఎన్నిక

**రాప్తాడు, అక్టోబర్ 17,మనంన్యూస్:** రాప్తాడు పండమేటి రాయుడు ఆలయా న్ని రెట్టింపు అభివృద్ధి చేసి భక్తులందరికీ అందుబాటులో ఉంచుతామని నూతనంగా ఎంపికైన చైర్మన్ వెంకట రాముడు వైస్ చైర్మన్ లక్ష్మయ్య ఆలయ సంఘం కమిటీ సభ్యులు సూచించారు. గురువారం సాయంత్రం పండమేటి రాయుడు ఆలయంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాప్తాడు గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో పండమేటి రాయుడు ఆలయాన్ని పూర్వీకులు నిర్మించారన్నారు. ఆలయాన్ని నూతనంగా నిర్మించి అన్ని హంగులతో వసతులు కల్పించి భక్తులకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే పరిటాల సునీత, రాప్తాడు మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో ఆలయాన్ని రెట్టింపు అభివృద్ధి చేస్తామని కమిటీ సభ్యులు సూచించారు.

